ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 17.08.2024 సమయం:13.10

ముఖ్యాంశాలు

1. కోల్ కతాలో ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటనకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా వైద్యులు, వైద్య సిబ్బంది నిరసలను చేస్తున్నారు. తెలంగాణలోని ఆస్పత్రుల్లోసైతం ఓపీ సేవలు నిలిచిపోయాయి.

2. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడంతో పాటు విద్యార్థులు ఆంగ్లపై పట్టు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

3. రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాలు ఒకేసారి మాఫీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బీఆర్ఎస్ ఆరోపించింది.

4. ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఈ రోజు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలియజేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

DOCTORS

కోల్ కతాలో ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా ఈ రోజు దేశ వ్యాప్తంగా వైద్యసేవలు నిలిచిపోయాయి. ఈ ఘటన జరిగిన  కోల్ కతాలోని ఆర్జీ కర్ ఆస్పత్రి ముందు వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఓపీ  సేవలు నిలిచిపోయినట్టు సమాచారం అందుతోంది. సికింద్రాబాద్  పరేడ్ గ్రౌండ్ నుంచి క్లాక్ టవర్ వరకు డెంటిస్ట్ అసోసియేషన్ వైద్యుల బృందం ర్యాలీ  చేపట్టింది.  ఈ రోజు ఉదయం ఆరు గంటల నుంచి రేపు ఉదయం 6 గంటల వరకు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్టు ఇండియన్ మెడికల్ అసోసియేషన్- ఐఎంఏ తెలిపింది. అత్యవసర వైద్య సేవలు మాత్రం పని చేస్తాయని పేర్కొంది. కాగా, నిరసన తెలుపుతున్న వైద్యుల బృందం, ఈ రోజు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశం కానున్నారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపి సేవలు నిలిపివేసి వైద్యులు నిరసన తెలిపారు. వైద్యులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి మంచిర్యాల ఐబీ చౌరస్తా వద్ద ర్యాలీతో ఆందోళన చేపట్టి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
నిర్మల్ జిల్లాలో కూడా  ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపి సేవలు నిలిపివేసి వైద్యులు నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జనరల్ ఆసుపత్రిలో ఔట్ పేషంట్ సేవలు నిలిపి వైద్యులు, వైద్య సిబ్బంది నిరసనలో పాల్గొన్నారు.

Editor/PTC, Manchiryal, Nirmal, Kottagudem,

Add Doctors

వరంగల్ జిల్లా వ్యాప్తంగా వైద్య సేవలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. వరంగల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నుండి కాకతీయ మెడికల్ కళాశాల వరకు వైద్యులు, సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కోదాడలో బస్టాండ్ సెంటర్ నుండి శ్రీనివాస థియేటర్ వరకు వైద్యులు నిరసన ర్యాలీ చేపట్టారు. దీంతో  జిల్లా వ్యాప్తంగా ఓపీ సేవలు నిలిచిపోయాయి.

PTC, WGL, SRPT

**PONNAM PRBHAKAR**

ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడంతో పాటు విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హైదరాబాద్- కార్వాన్ లోని కూల్సుంపుర జిల్లా పరిషత్,  ఉన్నత పాఠశాలల్లో మంత్రి ఆకస్మికంగా పర్యటించి,  ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ...ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించాలని ఉపాధ్యాలను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా రాష్ట్రంలో 1100 కోట్లతో 25 వేల పాఠాశాలలకు మౌలిక వసతులు కల్పించామని,  గత నెలలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కూడా పూర్తి చేశామని పేర్కొన్నారు. కల్సుంపుర పాఠాశాలలో టాయిలెట్స్, తాగునీరు  సమస్యలు తీరుస్తామన్నారు. మంత్రితో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దీన్ ,హైదరాబాద్ కలెక్టర్  అనుదీప్ దురిశెట్టి ఉన్నారు.   MSL

**RUNAMAFI-BRS**

2లక్షల రూపాయల లోపు పంట రుణాలు ఒకేసారి మాఫీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి వేముల ప్రశాంత్ రెడ్డి, విలేకరులతో మాట్లాడుతూ... కామారెడ్డి నిజామాబాద్ జిల్లాలో 2 లక్షల 4 వేల మంది రైతులకు రుణమాఫీ చేయకుండా వంచించారని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వంద రోజుల్లో హామీలు అమలు చేయని రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. PTC, KAMAREDDY

VP:

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉప రాష్ట్రపతి అక్షర విద్యాలయ కార్యక్రమాలలో, వెంకటాచలంలో జరిగే స్వర్ణభారత్ ట్రస్ట్ 23 వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అంతకుముందు హైదరాబాద్ లో ఉప రాష్ట్రపతికి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు వీడ్కోలు పలికారు.

NSD

**HARISH RAO**

సిద్ధిపేటలోని తన క్యాంప్ ఆఫీస్‌పై జరిగిన దాడిని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఖండించారు. దాడిని అడ్డుకోవాల్సిన పోలీసులే దుండగులను రక్షించడం సోచనీయమని ఆయన ఆరోపించారు.

హరీశ్‌రావు క్యాంప్ ఆఫీస్‌పై జరిగిన దాడిని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు ఖండించారు. సీనియర్ ఎమ్మెల్యేకు ఇలాంటి పరిస్థితి ఎదురైతే ఎలా అని ప్రశ్నించారు. గత పదేండ్లలో ఇలాంటి కక్ష సాధింపులు లేవని, కాంగ్రెస్ పార్టీ దిగజారి వ్యవహరిస్తోందని ఆరోపించారు.

GROUP-1

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా సమయాన్ని మార్చినట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగే ఈ పరీక్షలు గతంలో నిర్దేశించిన సమయం కంటే అరగంట ముందుగానే నిర్వహిస్తామని చెప్పింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. కానీ తాజా మార్పు ప్రకారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ రోజు నుంచి గ్రూప్ 1 మెయిన్స్ హాల్ టికెట్స్ అందుబాటులో ఉంటాయని, హాల్ టికెట్స్ తో పాటు శాంపిల్ ఆన్సర్ బుక్ లెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని అభ్యర్థులకు సూచించింది.

PN

**SAMPOORNA ABHIYAN**

సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. ఈ విషయమై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి.. మా ఆకాశవాణి ప్రతినిధి హరికృష్ణతో మాట్లాడుతూ...

**(BYTE)**

Bhadradri Kothagudem

**PODU BHUMULU**

పోడు భూముల సమస్యలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలు, అటవీ శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్లు, డీఎఫ్ఓలు, ఐటిడిఏ పీఓలు పాల్గొన్నారు. పోడు తగాదాలు, అర్హుల గుర్తింపు పై చర్చ జరుగుతోంది.-MSL

WEATHER UPDATE

ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఈ రోజు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, నాగర్‌కర్నూలు జిల్లాల్లో రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ-గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఈ రోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. కాగా, గడిచిన 24 గంటలలో పలు జిల్లాలలో భారీవర్షం కురిసింది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో వట్టివాగు రెండు గేట్లు అర్ధరాత్రి ఎత్తి 427 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. తిర్యాని మండలంలోని ఒంటిమామిడి గ్రామంలో వరద

నీరు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పిడుగులు పడడంతో కెరమెరి మండలంలో ఒక వ్యవసాయ కూలీ, ఆసిఫాబాద్ మండలంలో ఒక రైతు మృతి చెందారు.

PN/ PTC-ASIFABAD

**NAGARJUNA SAGAR**

ఎగువన మరోసారి వదర ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ కు లక్ష క్యూసెక్కుల నీరు వస్తోంది. దీంతో 4 గేట్లు ఎత్తి, ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా దిగువకు 80వేల క్యూసెక్కుల 79 వేల 698 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

PTC, Nalgonda

**HABSIGUDA ROAD ACCEDENT**

హైదరాబాద్ లోని హబ్సిగూడలో ఈ ఉదయం సిగ్నల్ వద్ద ఆగి ఉన్న ఆటోను, లారీ అదుపు తప్పి ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో ముందు వెళ్తున్న బస్సు కిందకు చొచ్చుకెళ్లడంతో, ఆటోలో ఉన్న పదో తరగతి విద్యార్థిని సాత్విక మృతి చెందగా... తీవ్రగాయాలైన ఆటో డ్రైవర్ ని, ఆస్పత్రికి తరలించినట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయ పోలీసులు తెలిపారు.- MSL

**NIRMAL DIST**

సీజినల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై వైద్యారోగ్య, పంచాయతీరాజ్, జ్యోతిబాపూలే, కేజీబీవి, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇప్పటివరకు విద్యా సంస్థల్లో పదివేల మంది విద్యార్థులకు జ్వర సర్వేలను నిర్వహించామని, ఈ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. PTC, NIRMAL

**SIRICILLA MILLERS**

సిరిసిల్లా జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ తమకు కేటాయించిన ధాన్యాన్ని వచ్చేనెల 30 లోగా పౌరసరఫరాల శాఖకు అందజేయాలని ఆ జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మిల్లర్లను ఆదేశించారు. 2023-24 ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ రా రైస్ లక్ష్యంపై జిల్లాలోని రైస్ మిల్లర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.